




Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్






సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 89 | శుక్రవారం 29 ఆగస్టు 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## హిమాచల్‌లో
# జల ప్రళయం..

- 300 దాటిన మృతుల సంఖ్య
- హిమాచల్ ప్రదేశ్‌లో వరుణుడి బీభత్సం
- ఈ సీజన్‌లో ఇప్పటివరకు 310కి చేరిన మృతుల సంఖ్య
- రూ.2,62,336 లక్షలకు పైగా ఆస్తి నష్టం అంచనా
- రెండు జాతీయ రహదారులతో సహా 582 రోడ్లు మూసివేత
- కుప్పకూలిన విద్యుత్, నీటి సరఫరా వ్యవస్థలు

హిమాచల్ ప్రదేశ్ – సూర్య వాస్తవం, ఆగస్టు 28

హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు సృష్టిస్తున్న విలయం అంతా ఇంతా కాదు. కుంభవృష్టి, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో రాష్ట్రం అతలాకుతలమవుతోంది. ఈ ఏడాది జూన్ 20న వర్షాకాలం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు వివిధ ప్రమాదాల్లో 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఆగస్టు 27 నాటికి

- మిగతా 2లో..

## మోదీ కూడా
# ఓట్ల దొంగతనానికి పాల్పడ్డారు

- బీహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర'
- బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై ఓట్లు తొలగించారని రాహుల్ ఆరోపణ
- రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయని వ్యాఖ్య
- బాధితుల్లో ఎక్కువగా బడుగు బలహీన వర్గాలవారేనని ఆరోపణ
- ఓట్ల దొంగతనంపై మరిన్ని ఆధారాలు బయటపెడతానన్న రాహుల్

న్యూఢిల్లీ– సూర్య వాస్తవం, ఆగస్టు 28

ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, 'ఓట్ చోర్– గద్దీ ఛోడ్' అనే నినాదంతో ఆయన చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా ఈరోజు సీతామఢీలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల



జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది పేర్లను అక్రమంగా తొలగించారని. ఇది ఓట్ల దొంగతనం కిందకే

- మిగతా 2లో..

# చైనా పర్యటనకు ప్రధాని మోదీ..

- జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం
- ఏడేళ్ల తర్వాత తొలిసారిగా చైనాకు ప్రధాని నరేంద్ర మోదీ
- గల్వాన్ లోయ ఘర్షణల అనంతరం ఇదే మొదటి పర్యటన
- ఎస్సీఓ సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేక భేటీ
- సరిహద్దు పెట్రోలింగ్‌పై ఒప్పందం తర్వాత మెరుగుపడుతున్న సంబంధాలు

న్యూఢిల్లీ– సూర్య వాస్తవం, ఆగస్టు 28

భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకోనుంది. సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణల అనంతరం, ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఆయన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఈ కీలక భేటీ ఆదివారం జరగనుంది. జపాన్ లో తన రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని మోదీ నేరుగా చైనాకు వెళ్లనున్నారు. అధ్యక్షుడు జీ జిన్‌పింగ్


- మిగతా 2లో..

## ఫాస్ట్‌ట్రాక్‌లో
# పారిశ్రామిక ప్రాజెక్టులు

- ఎస్ఐపిబిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- రూ.53,922 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- నవంబరు 15లోగా ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు

అమరావతి సూర్య వాస్తవం, ఆగస్టు 28

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక ప్రాజెక్టులు ఫాస్ట్ ట్రాక్‌లో పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రూ.53,922 కోట్ల మేర పెట్టుబడులు పెట్టే 30 ప్రాజెక్టులను ఆమోదించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 83,437 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని ఈ సందర్భంగా సిఎం అన్నారు. ఈ ప్రాజెక్టుల పురోగతిపై ఇక నుండి ప్రతినెలా సమీక్ష చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో మంత్రులు కూడా పరిశీలించాలని కోరారు. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని, అధికారులు కూడా అదే వేగంతో పనిచేయాలన్నారు. మహీంద్ర ఇవి వాహనాల ఉత్పత్తి ప్లాంటును ఎపిలో ఏర్పాటు చేసేలా తానే స్వయంగా సంప్రదింపులు జరుపుతున్నానని, దీనికి అనుగుణంగా అధికారులు స్పందించా



లని చెప్పారు. వ్యవసాయ ఆధారితమైన రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ కీలకమని, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపుతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇవి ప్రధాన భూమిక పోషిస్తాయని చెప్పారు. హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా

- మిగతా 2లో..



## తెలంగాణలో
# భారీ వర్షాలు, వరదలు..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే
- వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు విహంగ వీక్షణం
- ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన ముఖ్యమంత్రి
- వరద ప్రవాహాన్ని పరిశీలించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్– సూర్య వాస్తవం, ఆగస్టు 28

తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ముఖ్యమంత్రి స్వయంగా విహంగ వీక్షణం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఏరియల్ సర్వే అనంతరం ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి, వరద ప్రవాహాన్ని పరిశీలించారు.

- మిగతా 2లో..



# నేటి నుండి "సేనతో సేనాని"

- మూడు రోజులపాటు విశాఖలో ఉప ముఖ్యమంత్రి పవన్
- ఏర్పాట్లు పరిశీలించిన జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

విశాఖపట్టణం సూర్య వాస్తవం, ఆగస్టు 28

జనసేన పార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశాలు సేనతో సేనాని పేరిట గురువారం నుండి మూడు రోజులపాటు విశాఖలో జరగనున్నాయి. ఈ సందర్భంగా విశాఖపట్నంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాటులను జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ బుధవారం సాయంత్రం సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన


- మిగతా 2లో..

## సంక్షేమ పథకాలకు
# ప్రతి ఇంటికీ ఫ్యామిలీ కార్డు

- పూర్తి వివరాలు అందులోనే
- త్వరలో పాపులేషన్ పాలసీ
- 'ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్' సమీక్షలో సిఎం చంద్రబాబు

అమరావతి – సూర్య వాస్తవం, ఆగస్టు 28

రాష్ట్రప్రభుత్వం ఆయా కుటుంబాలకు అందిస్తోన్న ప్రయోజనాలపై పారదర్శకంగా ఉండాలని, దీనికోసం ఫ్యామిలీ కార్డును తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై చంద్రబాబు సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను సంతృప్తి స్థాయిలో అందించాలని, అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలని



తెలిపారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ స్కోర్ కేటాయించాలని చెప్పారు. ఫ్యామిలీ కార్డు అందించి, ప్రభుత్వ పథకాలను అందులో పొందుపరచాలని, పూర్తి వివరాలు ఆ కార్డులు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కుటుంబంలో ఎంతమంది ఉంటే వారందరికీ ఆ కార్డును ఇస్తే ఆధార్ కార్డు తరహాలో వారి అవసరాలకు

- మిగతా 2లో..



# బీజేపీ పాలనలో మైనార్టీలకు రక్షణ లేదు

- పీసీసీ చీఫ్ వై.ఎస్ షర్మిల

అమరావతి – సూర్య వాస్తవం, ఆగస్టు 28

మతతత్వ బీజేపీ పాలనతో మైనార్టీలకు రక్షణ లేదని పిసిసి చీఫ్ వై.ఎస్ షర్మిల తెలిపారు. విజయ వాడలోని ఆంధ్రరత్న భవన్‌లో ఏపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మైనార్టీల హక్కుల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి విలువ లేదన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌ల మధ్య చిచ్చుపెట్టడమే బిజెపి సిద్ధాంత మన్నారు. ఆ చిచ్చులో చలి కాచుకొం టుందన్నారు. సిఎఎ, వక్ఫ్ బిల్లు సవరణ,

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# చైనా పర్యటనకు ప్రధాని మోదీ..

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ సదస్సుకు హాజరవుతున్నారు. గత నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ, పెట్రోలింగ్ నిర్వహించడంపై ఇరు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సానుకూల వాతావరణంలో ఈ పర్యటన జరగనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతేడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమయ్యారు.

ఈ నెల 19న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయి, ఎస్సీఓ సదస్సుకు రావాల్సిందిగా జిన్‌పింగ్ పంపిన ఆహ్వాన పత్రాన్ని స్వయంగా అందజేశారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని మోదీ స్పందిస్తూ, “గతేడాది కజాన్‌లో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల ప్రయోజనాలకు, సున్నితత్వాలకు పరస్పరం గౌరవం ఇచ్చుకుంటూ సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టియాంజిన్‌లో జరగబోయే సమావేశం కోసం ఎదురుచూస్తున్నాను” అని ‘ఎక్స్’ (ట్విట్టర్) లో పోస్ట్ చేశారు.

ప్రధాని మోదీ పర్యటన ఇరు దేశాల సంబంధాల మెరుగుదలకు, అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని భారత్‌లో చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఈ నెల 21న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి ఇరు దేశాల బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతను కాపాడటం అత్యంత ముఖ్యమని, సరిహద్దు సమస్యకు న్యాయబద్ధమైన, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు పీఎంఓ ఒక ప్రకటనలో పేర్కొంది.

## మోదీ కూడా
# ఓట్ల దొంగతనానికి పాల్పడ్డారు

(మొదటి పేజీ తరువాయి)

వస్తుందని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, “బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ఓట్లను దొంగిలిస్తున్నాయి. గతంలో మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటకలోనూ ఇదే విధంగా చేశారు. ఇప్పుడు బిహార్ వంతు వచ్చింది. కానీ, బిహార్ ప్రజలు తమ ఓట్లను దొంగిలించడానికి అంగీకరించరు” అని హెచ్చరించారు. తొలగించిన ఓట్లలో ఎక్కువ శాతం బడుగు, బలహీన వర్గాలకు చెందినవేనని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీకి సంబంధించి రాబోయే రోజుల్లో మరిన్ని ఆధారాలు బయట పెడతానని రాహుల్ స్పష్టం చేశారు. కొంతమంది పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూర్చేందుకే బీజేపీ ప్రజల ఓటు హక్కును కాలరాస్తోందని ఆయన విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా దొంగిలించిన ఓట్లతోనే ఏర్పడిందని, ప్రధాని సైతం ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని సంచలన ఆరోపణలు చేశారు. యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ స్థానిక సీతాదేవి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 17న ప్రారంభమైన ‘ఓటర్ అధికార్ యాత్ర’ 16 రోజుల పాటు 1300 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. వచ్చే నెల 1న పట్నాలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభతో ఈ యాత్ర ముగియనుంది.

## హిమాచల్‌లో
# జల ప్రళయం..

(మొదటి పేజీ తరువాయి)

మృతుల సంఖ్య 310కి చేరింది. వీరిలో 158 మంది నేరుగా వర్ష సంబంధిత ప్రమాదాలైన కొండచరియలు విరిగిపడటం, ఇళ్లు కూలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం, విద్యుత్ షాక్ వంటి కారణాలతో మరణించారు. మరో 152 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోయారు. ఈ ప్రకృతి విపత్తులో సుమారు 369 మంది గాయపడగా, మరో 38 మంది ఆచూకీ గల్లంతైంది. ఈ వర్షాల కారణంగా మండి జిల్లా అత్యంత తీవ్రంగా నష్టపోయింది. ఒక్క మండి జిల్లాలోనే 51 మరణాలు సంభవించగా, కాంగ్రాలో 49, చంబాలో 36, సిమ్లాలో 28 మంది మరణించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టం కూడా భారీ స్థాయిలోనే ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల నష్టం విలువ మొత్తం రూ.2,62,336.38 లక్షలు దాటినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు.

బుధవారం సాయంత్రం నాటికి రాష్ట్రవ్యాప్తంగా రెండు జాతీయ రహదారులతో సహా 582 రోడ్లపై రాకపోకలు నిలిచిపోయాయి. ముఖ్యంగా కులు, మండి, కాంగ్రా, సిమ్లా జిల్లాలపై ప్రభావం ఎక్కువగా ఉంది. కేవలం కులు జిల్లాలోనే ఎన్‌హెచ్-03, ఎన్‌హెచ్-305 మార్గాలను అధికారులు మూసివేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,155 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 346 తాగునీటి సరఫరా పథకాలు దెబ్బతిన్నాయి. దీంతో అనేక ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## ఫాస్ట్‌ట్రాక్‌లో
# పారిశ్రామిక ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

వివిధ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మూడు నెలల్లో అన్నినియోజవకర్గాల్లో పార్కులు అందుబాటులోకి రావాలని సూచించారు. ఆటోనగర్లలో రెడ్, ఆరెంజ్ కేటగిరీ పరిశ్రమలకు తదుపరి అనుమతులు రాకపోవడంపై సమీక్షించిన సిఎం దీనికి తగిన కార్యాచరణ చేయాలని తెలిపారు. తిరుమలలో కొండను ఆనుకుని హోటల్‌కు గతంలో స్థలం కేటాయించారని, పవిత్రతను దృష్టిలో పెట్టుకుని హోటల్ స్థలాన్ని మార్చామని, దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు.

## తెలంగాణలో
# భారీ వర్షాలు, వరదలు..

(మొదటి పేజీ తరువాయి)

**భద్రాచలం వద్ద పెరుగుతున్న నీటిమట్టం**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. బుధవారం వరకు తగ్గుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. ఉదయం 10 గంటలకు గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల ఇంకా నీటిమట్టం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. చర్ల మండలంలోని తాలిపేరు జలాశయంలోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది.

# నేటి నుండి “సేనతో సేనాని”

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ రాబోయే మూడు రోజులు జనసేన పార్టీకి అద్భుతమైన పండగ వాతావరణం లాంటిదని, మూడు రోజులు పవన్ కళ్యాణ్ విశాఖపట్నంలోనే ఉండి పార్టీ కార్యకర్తలకు నాయకలకు పూర్తిస్థాయిలో అందు బాటులో ఉంటారని తెలిపారు. ఈ సమావేశాలు నిర్వహించే ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంకు విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు ప్రాంగణంగా పేరును ఖరారు చేయడం జరిగిందని దీనితో పాటు స్టేడియంకున్న ఐదు ముఖద్వారాలకు తెన్నేటి విశ్వనాథం, కోడి రామ్మూర్తి , గురజాడ అప్పారావు, వీరనారి గుండమ్మ, మహాకవి శ్రీశ్రీ పేర్లు నామకరణం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశాలకు రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 15 వేల మంది నేతలు కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

గురువారం ఉదయం జనసేన పార్టీ అధినేత విశాఖపట్నం చేరుకుంటారని అనంతరం ఉదయం 9 గంటల నుండి జనసేన పార్టీ లెజిస్లేటివ్ విభాగంతో వైఎంసిఏ ప్రాంగణంలోని బే వ్యూ హోటల్ లో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నమని తెలిపారు. ఈ సమావేశానికి జనసేన పార్టీకి చెందిన రాష్ట్ర శాసనసభ్యులు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండల సభ్యులు పాల్గొంటారని, మధ్యాహ్నం 3 గంటలకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గంతో సమావేశం అవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చేస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలతోపాటు క్షేత్రస్థాయిలో ఆయా ప్రాంతాల సమస్యలు తెలుసుకోవడానికి పవన్ కళ్యాణ్ ఆయా ప్రాంతాల నేతలు కార్యకర్తలతో మాట్లాడతారని ఆయన అన్నారు. 29వ తేదీ శుక్రవారం జరిగే కార్యక్రమాలకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుండి ఒక్కో నియోజకవర్గం నుండి పదిమంది క్రియాశీలక సభ్యులతో పవన్ కళ్యాణ్ సమావేశం అవుతారని ఆయా ప్రాంతాలకు సంబంధించి అనేక అంశాలపై, భవిష్యత్తు ప్రణాళికలకు సంబంధించి చర్చించడంతోపాటు కూటమి ప్రభుత్వాన్ని బలోపేతం చేసి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ కార్యకర్తలకు నేతలకు రోడ్ మ్యాప్ చూపిస్తారని ఆయన తెలిపారు. 30వ తేదీన శనివారం అల్లూరి సీతారామరాజు సభా ప్రాంగణంలో ప్రధాన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయంత్రం 6 గంటలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రసంగం ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ సమావేశాలకు జనసేన పార్టీలో ఉన్న శ్రేణులందరికీ ఆహ్వానం అందించామని తెలంగాణలో ఉన్న కార్యకర్తలతో పాటు కర్ణాటక, తమిళనాడులో ఉన్న క్రియాశీల సభ్యులకు కూడా ఆహ్వానాలు పంపడం జరిగిందని వారంతా గురువారం ఉదయానికి విశాఖ చేరుకుంటారని ఆయన అన్నారు.

ఇదిలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా వర్షాలు పడుతున్న తమ నాయకులంతా సమిష్టిగా పనిచేస్తూ సభా ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారని, అదేవిధంగా గురువారం ఉదయం జనసేన నేతకు ఘన స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారని ఆయన తెలిపారు. సామాన్యులతో పాటు నాయకులకు ఒకే వేదికపై ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చే అదే విధంగా ఆహ్వానం పలికిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఇప్పటికే కార్యకర్తలకు క్రియాశీల సభ్యులకు డిజిటల్ పార్సెల్ పంపడం జరిగిందని, ఫిజికల్గా కొన్ని పాసులు జిల్లా అధ్యక్షులు అందిస్తారని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా కార్యకర్తల ప్రతినిధుల వారి కేటాయించిన ప్రదేశాలకు వచ్చే సేవతో సేనాని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , వంశీ కృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, లోకం మాధవి, నిమ్మక జయకృష్ణ , డిసీసిబి చైర్మన్ కోన తాతారావు, డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు
# ప్రతి ఇంటికీ ఫ్యామిలీ కార్డు

(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగించుకుంటారని తెలిపారు. ఆ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ కుటుంబ సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్ట పరచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో పాపులేషన్ పాలసీని త్వరలో తీసుకొస్తామన్నారు. ప్రజలే ఆస్తి అని, వారి ద్వారానే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి అని తెలిపారు. జనాభా పెరిగితే సంపద పెరిగే రోజులు వచ్చాయని అన్నారు. ఇది కొనసాగాలంటే చక్కటి కుటుంబ వ్యవస్థ ఉండాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి కొన్ని చోట్ల కనిపిస్తోందని, అలా జరగడం బాధాకరమన్నారు. దీని నివారణ కోసమే పాపులేషన్ పాలసీ తీసుకొస్తున్నామని చెప్పారు. అదికారులు ఆ దిశగా కసరత్తు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి కుటుంబాలు ఉంటే పథకాలు రావనే ఆందోళన లేకుండా ఉండేందుకు అవసరమైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రీ డిజైన్ చేస్తామన్నారు. లబ్ధిదారులకు మరింత మేలు చేకూర్చడంతో పాటు కుటుంబాలు విడిపోకుండా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో
# మైనార్టీలకు రక్షణ లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టికల్ 370, అయోధ్య రామమందిరం వంటి వివాదాలతో ముస్లింల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారన్నారు. రాష్ట్రంలో టిపిడి, వైసిపి, జనసేన మూడు బిజెపి పార్టీలేనన్నారు. టిడిపి, జనసేన బహిరంగ పొత్తులో ఉంటే, వైసిపి అధినేత జగన్‌ది అక్రమ పొత్తుగా పేర్కొన్నారు. సెక్యులర్ పార్టీల ముసుగులో మైనార్టీలను టిడిపి, వైసిపిలు మోసం చేస్తున్నాయని తెలిపారు. మైనార్టీల ప్రయోజనాలు దెబ్బతినే అన్ని బిల్లులకు ఈ పార్టీలు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు, జగన్ ఇద్దరూ మైనార్టీ ద్రోహులేనన్నారు. 45, 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని తెలిపారు. ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్, మైనార్టీ సబ్ ప్లాన్ బురిడీ కొట్టించారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ, మైనార్టీ విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల మొదటి వారంలో
# 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా
### - మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 28**

వచ్చే నెల మొదటి వారంలో మరో 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు కేంద్రం హామీ ఇచ్చిందని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు తెలిపారు. కొద్ది రోజుల కిందట పంపిన 10,350 మెట్రిక్ టన్నుల యూరియా గురువారం గంగవరం పోర్ట్‌కు చేరుకుంటుందని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇండియా పొటాష్ లిమిటెడ్ (ఐపిఎల్) కంపెనీ నుంచి ఈ యూరియా గంగవరం పోర్ట్‌లో దిగుమతి కానుందన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని వ్యవసాయ పంటల సాగు పరిస్థితి, వాటి దశలను బట్టీ యూరియా అవసరాలను శాస్త్రీయంగా బేరీజు వేసుకుని ప్రణాళిక బద్ధంగా అత్యంత అవసరం ఉన్న ప్రాంతాలకు తక్షణమే యూరియాను సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావును మంత్రి ఆదేశించారు. రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కి యూరియా పుష్కలంగా లభిస్తుందని తెలిపారు. వచ్చే రబీ సీజన్‌కు ముందస్తుగా కొనుగోలు చేయాల్సిన వసరం లేదని రైతులు విజ్ఞప్తి చేశారు. పంట తక్షణ అవసరాలకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని సూచించారు.

# తక్షణమే ఉల్లి కొనుగోళ్లు
### - క్వింటా రూ.1200కు కొనాలని సిఎం ఆదేశం

**అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 28**

రైతుల నుంచి ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్వింటా రూ.1,200 చొప్పున కొనుగోలు చేయాలన్నారు. ఉల్లి రైతులకు నష్టం రాకుండా చూడాలని, మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి ఆ నష్టాన్ని భరించాలని చెప్పారు. కమ్యూనిటీ హాళ్లను అద్దెకు తీసుకుని పంటను ఆరబెట్టాలన్నారు. ఆరబెట్టిన ఉల్లిని రైతు బాజార్లకు తరలించి వినియోగదారులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఉల్లికి రేటు వచ్చేంత వరకూ కమ్యూనిటీ హాళ్లలో నిల్వ చేసేందుకు రైతులకు అవకాశం కల్పించాలన్నారు. రైతులు నష్టపోకుండా, వినియోగదారులు ఇబ్బందిపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఉల్లి పంట దెబ్బతిన్న కారణంగా, మహారాష్ట్ర పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట చేతికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశిం చారు. వీటిని మరింత అభివృద్ధి చేయాలన్నారు. మార్కెట్ యార్డుల్లోని 2 నుంచి 3 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్‌లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాల న్నారు. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డ్ స్థలాలు వినియోగించాలని, ధరల నియంత్రణకు, ద్రవ్యోల్బణం పెరగకుండా ఈ చర్యలు ఉపకరిస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తక్షణమే అన్ని జిల్లాల్లో
# కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయండి
### - హోం మంత్రి అనిత సమీక్ష

**అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 28**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సహాయక చర్యలపై దృష్టి సారించిన మంత్రులు... అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేస్తున్నారు. వర్షాల పరిస్థితిపై హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణా నది పరీవాహక ప్రాంతాలు, ఇతర లోతట్టు ప్రాంతాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను, రహదారులపై కూలిన చెట్లను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు.

మరోవైపు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో భద్రతా కారణాల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకటి రెండు చోట్ల మినహా పెద్దగా సమస్యలు తలెత్తలేదని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జన ఊరేగింపుల సమయంలో విద్యుత్ తీగల పట్ల సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కూడా ఆయన ఆదేశించారు.

# సంపాదకీయం

## ప్రతి ఐదేళ్లలో 60 శాతం పెరుగుదల



బంగారం ధర మళ్లీ ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరువ అవుతోంది. బంగారం ధర ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది. గత ఇరవై ఏళ్లలో పసిడి ధరల వేగం చూస్తే మతిపోతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 2000వ సంవత్సరంలో రూ.4,400 ఉండగా.. 2005 నాటికి రూ.7 వేలకు పెరిగింది. 2010లో తులం బంగారం ధర రూ.18,500గా ఉండగా.. 2015 నాటికి రూ.26,300కి చేరుకుంది. 2020లో 10 గ్రాముల బంగారం ధర రూ.48,600గా ఉంది.ప్రస్తుతం తులం బంగారం ధర రూ.1,03,000గా ఉంది. పసిడి ప్రతి ఐదేళ్లకు సగటున 50 నుంచి 60 శాతం దాకా పెరుగుతూ చ్చింది. ఏడాదికి కనీసం 15 శాతం రేటు పెరుగుతోంది. నిజానికి కరోనా సమయంలో బంగారం ధర పెరిగినా.. తులం బంగారం రూ.లక్షకు చేరడానికి మరో పదేళ్లు పడుతుందని అప్పట్లో అంచనా వేశారు. కానీ ఆ అంచనాలన్నీ తప్పని నిరూపిస్తూ.. ఐదేళ్లు తిరక్కుండానే.. పుత్తడి రూ.లక్ష దాటి సామాన్యుల్ని బెదరగొడుతోంది.భౌగోళిక రాజకీయ అనిశ్చితుల తరుణంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడం బంగారం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ ధరలు చూశాక అసలు బంగారం ఎలా కొనాలా అని సామాన్యులు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. ఓవైపు పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. మరోవైపు పండగల సీజన్ ప్రారంభం కాబోతోంది. ఇలాంటి టైమ్ లో పసిడి అందుబాటులో లేకుండా పోవడం సామాన్యుడికి మింగుడుపడటం లేదు. తులం బంగారం రూ.లక్ష పెట్టి కొని కూతుళ్ల పెళ్లిళ్లు చేయడం మధ్యతరగతి తండ్రులకు తలకు మించిన భారంగా మారింది. కానీ భారతీయ సమాజంలో పెళ్లంటే.. బంగారం తప్పనిసరి. అలాంటి పసిడి కొనే పరిస్థితి లేకపోవడంతో.. చాలా కుటుంబాల ప్లాన్లు తల్లకిందులౌతున్నాయి. కొంతమంది ఇతరత్రా ఖర్చు?లు తగ్గించుకుని, మరికొంతమంది బడ్జెట్ ఇంకా పెంచుకుని ఏవో తంటాలు పుడతున్నారు. కానీ మెజార్టీ మిడిల్ క్లాస్ తండ్రులు మాత్రం దేవుడిపైనే భారం వేసి నెట్టుకొస్తున్నారనే చెప్పాలి జూలై నెలలో కాస్త తగ్గుముఖం పట్టినట్టు అనిపించిన బంగారం ధరలు ఈ నెల మొదటి వారంలో ఊహించని విధంగా భారీ పెరుగుదలను నమోదు చేశాయి.భారతీయులకు బంగారు ఆభరణాలు అంటే ఎంత ఆసక్తి ఉంటుందో తెలిసిందే. ముఖ్యంగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు, పండగల సమయాల్లో కచ్చితంగా గోల్డ్ జువెల్లరీ కొనుగోలు చేస్తుంటారు. ఆడపిల్ల పెళ్లి సమయంలో వారికి బంగారం పెడతారు. ఇది మన దగ్గర ఎప్పటినుంచో సంప్రదాయంగా ఉంది. ఇంకా ఏదైనా చిన్న పిల్లల ఫంక్షన్ల సమయాల్లో బంగారాన్నే గిఫ్ట్‌గా ఇస్తుంటారు. అంతటి డిమాండ్ ఉంటుంది. ఈ డిమాండ్ దృష్ట్యానే రేట్లు ఉంటాయి. ఇక ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా బంగారానికి ఊహించని స్థాయిలో డిమాండ్ పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రేట్లు కూడా రికార్డు స్థాయి గరిష్టాలకు ఎగబాకుతున్నాయి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాలతో డాలర్ ప్రభావితం అవడం, యూఎస్ విధిస్తున్న సుంకాలు వెరసి బంగారం ధరలు పెరుగుతున్నాయి. సాధారణంగా డాలర్ బలం పుంజుకుంటే బంగారం ధరలు తగ్గుముఖం పడతాయి. ప్రపంచ విపణిలో బంగారం ధరలకు డాలర్ విలువకు మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. ప్రస్తుతం గ్లోబల్ ఉద్రిక్తతల మధ్య మార్పులకు లోనవుతున్న బంగారం ధరలు ప్రస్తుతం పెరుగుతున్నాయి.ట్రంప్ టారిఫ్ లు పలు దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదిపేశాయి. మార్కెట్లలో అనిశ్చితి రాజ్యమేలుతోంది. ఇలాంటి సంక్షోభ, సంక్లిష్ట సమయాల్లో బంగారం సురక్షిత పెట్టుబడి సాధనంగా ఉంటుంది. తద్వారా పెట్టుబడిదారులు ఇటువైపు మొగ్గుచూపుతారు. దీంతో రేట్లు కూడా పెరుగుతుంటాయి. భారత్ సహా పలు దేశాలపై ట్రంప్ పెద్ద మొత్తంలో దిగుమతి సుంకాల్ని విధించారు. గోల్డ్ రేటు భారీగా పెరగ్గా.. మళ్లీ రష్యా చమురు వివాదం పరిష్కారం అయ్యే వరకు భారత్‌తో చర్చలేం ఉండవని ట్రంప్ చేసిన ఒక్క ప్రకటనతో బంగారం రేట్లు మళ్లీ భారీగా పుంజుకున్నాయి. ఆల్ టైమ్ హైని నమోదు చేశాయి.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు, డాలర్ విలువ క్షీణించడం వంటివి కూడా పసిడి వైపు పెట్టుబడులు మళ్లడానికి కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ఇప్పటివరకు పన్ను మినహాయింపు కింద ఉన్న స్విట్జర్లాండ్ బంగారంపై కొత్త టారిఫ్ వల్ల ప్రపంచ పసిడి మార్కెట్లో సరఫరా దెబ్బతినే అవకాశం ఉంది. ప్రధానంగా అమెరికా జాబ్ మార్కెట్ బలహీనత, ఫెడ్ వడ్డీ రేట్ల కోత ప్రభావం బంగారంపై డైరక్ట్ గా పడుతోంది.మన దేశంలో కేవలం నగల కోసమే కాకుండా బంగారాన్ని పెట్టుబడిగా చూసే ధోరణి కూడా పెరిగింది. మన దగ్గర పెట్టుబడి మార్గాల విషయానికొస్తే బంగారంతో పాటు భూమి, ఫిక్స్ డ్ డిపాజిట్లున్నాయి. ఎక్కువ మంది భారతీయుల దృష్టిలో ఉన్న పెట్టుబడి ఆప్షన్లు ఇవే. కాకపోతే బంగారం, ఫిక్స్ డ్ డిపాజిట్ల కంటే భూమిపై పెట్టిన పెట్టుబడికే ఎక్కువ ప్రతిఫలం వస్తుందని గణాంకాలు చెబుతున్నాయి. పాతికేళ్ల క్రితం 10 గ్రాముల బంగారం ధర రూ.4 వేలు. అదే ఇప్పుడు 10 గ్రాముల బంగారం ధర రూ.1,04.000. అంటే 2000వ సంవత్సరంలో 25 తులాలు బంగారం కొనుంటే.. ఇప్పుడు పాతిక లక్షల రూపాయలు అవుతాయి. అదే 2000వ సంవత్సరంలో రూ. లక్ష పెట్టి భూమి కొంటే.. అదిప్పుడు రూ. కోటి అవుతుంది. అదే పాతికేళ్ల క్రితం రూ.లక్ష ఫిక్స్ డ్ డిపాజిట్ చేస్తే.. ఇప్పుడు రూ.16 లక్షలు అవుతుంది. ఇక్కడ ఫిక్స్ డ్ డిపాజిట్ కంటే బంగారంపై ఎక్కువ ప్రతిఫలం వస్తోంది. కానీ దాని కంటే భూమి మీద పెట్టే పెట్టుబడికి మరింత ప్రతిఫలం వస్తుందని రుజువైపోతోంది. ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్న పసిడి ధరను దృష్టిలో పెట్టుకుని చూస్తే.. బంగారం కంటే భూమిపై పెట్టుబడి పెట్టడమే మేలనే అభిప్రాయాలు వస్తున్నాయి.

# కోర్టు మెట్లు ఎక్కుతున్న ఎమ్మెల్సీలు



**ఏలూరు – సూర్య వాస్తవం**

ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం మరోసారి చర్చకు వచ్చింది. ఎన్నికల ఫలితాల తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలామంది ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. తమ ఎమ్మెల్సీ పదవులకు సైతం రాజీనామాలు ప్రకటించారు. మండలి చైర్మన్ ఫార్మేట్లో రాజీనామా లేఖలను పంపించారు. అయితే ఏడాది అవుతున్న ఆ రాజీనామాలను ఆమోదానికి నోచుకోలేదు. దీంతో వారంతా న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సిద్ధపడుతున్నారు. అయితే తాజాగా జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ.. హైకోర్టును ఆశ్రయించారు. ఏపీలో ఎమ్మెల్సీ రాజీనామా వ్యవహారం హైకోర్టుకు చేరింది. తన రాజీనామాను ఆమోదించాలని కోరుతూ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. తాను గతేడాద నవంబర్ 23న తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని.. ఈ మేరకు శాసనమండలి ఛైర్మన్‌కు లేఖ సమర్పించానని కోర్టుకు తెలిపారు. అయితే, దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని హైకోర్టును ఆశ్రయించానన్నారు. చట్ట ప్రకారం తన రాజీనామాను ఆమోదించేలా ఆదేశించాలని కోరారు.. దీంతో అదే బాటలో మిగతా ఎమ్మెల్సీలు సైతం కోర్టుకు వెళ్లే పరిస్థితి కనిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఎమ్మెల్సీలు కర్రీ పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జాకీయాఖానం రాజీనామా చేశారు. అయితే ఈ రాజీనామాలను మండలి చైర్మన్ మోసేన్ రాజు ఆమోదించడం లేదు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో బలం ఉంది. ఏవైనా బిల్లులు వస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించాలని జగన్మోహన్ రెడ్డి భావించారు. అక్కడే కూటమి కొత్త ఎత్తుగడ వేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలకు రాజీనామా చేయించి.. వారి స్థానంలో కూటమి నేతలతో ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలని చూసింది. తద్వారా శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెక్ చెప్పాలని భావించింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మండలి చైర్మన్ మోసేన్ రాజు దీనికి అడ్డుపడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం పొందితే.. మండలి మొత్తం కూటమి చేతుల్లోకి వెళ్లిపోతుందని భావించి.. ఆ రాజీనామాలను ఆమోదించకుండా పెండింగ్లో పెట్టారు. ఏడాదికాలంగా తొక్కి పెట్టారు.శాసనమండలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. ఎన్నికల ఫలితాల తర్వాత 38 మంది వరకు ఎమ్మెల్సీల మద్దతు ఉండేది. తెలుగు దేశం పార్టీ ప్రాతినిధ్యం తక్కువ. ఇటువంటి పరిస్థితుల్లో చాలామంది ఎమ్మెల్సీలు వైసిపికి దూరమయ్యారు. తెలుగుదేశం పార్టీతో పాటు జనసేనకు దగ్గరయ్యారు. అటువంటి వారు రాజీనామా చేసినా ఇంతవరకు ఆమోదానికి నోచుకోలేదు. కూటమితో ఒప్పందం చేసుకున్న చాలామంది ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామా ఆమోదానికి నోచుకుని ఉంటే టిడిపి తో పాటు జనసేనలో చేరేవారు. కానీ వైసీపీకి చెందిన మండలి చైర్మన్ అడ్డుపడుతున్నారు. దీంతో పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి పొలిటికల్ డిఫెన్స్ లో ఉన్నారు. అటు మర్రి రాజశేఖర్ పరిస్థితి అలానే ఉంది. జయ మంగళం వెంకటరమణ మాత్రం జనసేనలో చేరారు. ఆయన టిడిపి నుంచి వైసీపీలో ఎన్నికలకు ముందు చేరారు. వైసిపి ఓడిపోవడంతో జనసేనలో చేరారు. తన రాజీనామాను ఆమోదించాలని తాజాగా ఆయన కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు ఇస్తే మాత్రం.. మిగతావారు సైతం కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. చూడాలి మరి ఎలాంటి తీర్పు వస్తుందో?

# అందరూ మిత్రులే...



**విజయవాడ – సూర్య వాస్తవం**

ఏ రాష్ట్రంలోనైనా ప్రాంతీయ పార్టీలు ప్రత్యర్థులుగా ఉంటూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని ఒకరు మద్దతిస్తే, మరొకరు వ్యతిరేకిస్తారు. కానీ ఏపీ రాజకీయాల తీరు వేరు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి ఇక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, వైసీపీలు కేంద్రంలో ఉండే బీజేపీ వైపు నిలుస్తున్నాయి. 2014 ఎన్నికల్లో టీడీపీ నేరుగా బీజేపీతో పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ కూడా కేంద్రంలో ఉన్న బీజేపీకి అనేక సందర్భాల్లో మద్దతుగా నిలిచింది. ఇక నాడు ప్రారంభమయిన దోస్తీ నేటి వరకూ కొనసాగుతూనే ఉంది. 2014లో కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన టీడీపీ, బీజేపీలు తర్వాత విభేదాలతో విడిపోయాయి. ఎన్డీఏ నుంచి టీడీపీ బయటకు వచ్చేసింది. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో నాడు బీజేపీని వ్యతిరేకించిన చంద్రబాబు దాదాపు ఐదేళ్లు ఢిల్లీకి వెళ్లలేదు. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ పట్ల టీడీపీ సాఫ్ట్ కార్నర్ గా వ్యవరిస్తూ వచ్చింది. అంతేకాదు టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు నలుగురు బీజేపీలోకి వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి నాడు అధికారంలో ఉన్న వైసీపీ, ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతిస్తూ వస్తుంది. 2018 లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్న టీడీపీ చివరకు 2019 లో ఫలితాల తర్వాత మాత్రం తిరిగి బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నం చేసింది. 2024లో తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీలు కలసి పోటీ చేసి అధికారంలోకి రాగలిగాయి ఇక గత పదేళ్ల నుంచి ఏ ఎన్నికలో ఏ ఫలితం వచ్చినప్పటికీ, అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అవసరమైన సమయంలో టీడీపీ, వైసీపీలు నేరుగానే మద్దతు ప్రకటిస్తూ వస్తున్నాయి. ఒరకంగా చూడాలంటే టీడీపీ, వైసీపీలు రెండూ బీజేపీని శత్రువుగా చూడటం లేదు. రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ కు మాత్రం దగ్గరయ్యే ప్రయత్నం చేయడం లేదు. అందుకే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ, అలాగే కేంద్ర ప్రభుత్వం ఆమోదించే ప్రతి బిల్లును కూడా సమర్థించే పరిస్థితులు వచ్చాయి. అందుకే ఆంధ్రప్రదేశ్ లో బీజేపీకి శత్రుపార్టీ అంటూ ఏమీ లేదు. అందరూ మిత్రులే. అదే పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో మాత్రం ఇటు ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్, అటు జాతీయ పార్టీ కాంగ్రెస్ వ్యతిరేకంగా ఉండగా, ఏపీలో మాత్రం భిన్నమైన రాజకీయ పరిస్థితులున్నాయి. భవిష్యత్ లోనూ ఇలాగే కొనసాగే అవకాశాలున్నాయి. ఎవరు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా సపోర్టు మాత్రం బీజేపీకి ఇవ్వడం మాత్రం ఇక్కడ రివాజుగా మారింది. తాజాగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ వైసీపీ మద్దతు పలకడంతో మరొకసారి ఇది చర్చనీయాంశంగా మారింది.

# కేసీఆర్‌కు ఏమైంది...

**హైదరాబాద్ – సూర్య వాస్తవం**

తెలంగాణ రాజకీయాలలో గులాబీ దళపతి కేసీఆర్ ది ప్రత్యేకమైన ముద్ర. ముఖ్యంగా గడచిన పది సంవత్సరాలలో ఆయన తెలంగాణ రాజకీయాలను శాసించారు. తెలంగాణ రాజకీయాలను శ్వాసించారు. దక్షిణాది నుంచి ఏకంగా దేశ రాజకీయాలలో ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని అనుకున్నారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే కెసిఆర్ ఈ సమయానికి దేశ రాజకీయాలలో కీలకపాత్ర పోషించేవారు. కానీ ఆయన అనుకున్నవి నెరవేరలేదు కాబట్టి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షానికి మాత్రం పరిమితమయ్యారు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కూడా ఆయన వేలు పెట్టారు. కానీ అక్కడ కూడా ఆయన ఊహించని ఫలితమే వచ్చింది.తెలంగాణలో 2023 లో జరిగిన ఎన్నికల్లో కెసిఆర్ ఊహించని ఫలితం వచ్చింది. దానికి తోడు ఆయన కామారెడ్డిలో పోటీ చేసి ఓడిపోయారు. అంతేకాదు తెలంగాణలో ప్రభుత్వం కొలువు తీరే క్రమంలోనే ఆయన తన ఇంట్లో కాలు జారిపడ్డారు. ఆ సమయంలో ఆయన కాలు ఫ్రాక్చర్ అయింది. కొంతకాలం ఆసుపత్రిలో చికిత్స పొందారు. అనంతరం శస్త్ర చికిత్స చేయించుకుని శాసనసభలోకి అడుగుపెట్టారు. శాసనసభకు ఆయన రెండు మూడు పర్యాయాలకు మించి ఎక్కువ హాజరు కాలేదు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ కర్ర పట్టుకొని కేసీఆర్ ప్రసంగించారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇక మధ్య మధ్యలో కెసిఆర్ తరచూ అనారోగ్యానికి గురి కావడం.. పరీక్షలు చేయించుకోవడం పరిపాటిగా మారిపోయింది.ఇటీవల కూడా గులాబీ దళపతి అనారోగ్యానికి గురయ్యారని వార్తలు వచ్చాయి. ఆయన రక్తంలో సోడియం నిలువలు పెరిగిపోయాయని.. వైద్యులు బయటికి వెల్లడించారు. వైద్యుల బృందం నేరుగా ఆయన ఉన్న వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి పరీక్షలు నిర్వహించారని.. కెసిఆర్ ఆరోగ్యానికి పెద్దగా ఇబ్బంది లేదని గులాబీ మీడియా వెల్లడించింది. దీనికి తోడు కొంతకాలంగా కేసీఆర్ కుటుంబంలో రాజకీయంగా విభేదాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు.. గులాబీ పార్టీ శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత మధ్య రాజకీయంగా విభేదాలు ఏర్పడినట్లు తెలుస్తోంది. లేఖల లీకులు, కార్మిక సంఘ గౌరవ అధ్యక్ష పదవి నుంచి జాగృతి అధినేత్రిని తొలగించడం వంటి పరిణామాలు ఇటీవల కాలంలో చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో సోదరి సోదరుల మధ్య పూడ్చలేని ఆగాధం ఏర్పడిందని తెలుస్తోంది. దీనిని గులాబీ మీడియా ఖండించినప్పటికీ.. అంతర్గతంగా జరుగుతోంది అదేనని సమాచారం.ఎంత అనారోగ్యానికి గురైనప్పటికీ కెసిఆర్ ముఖంలో కొద్దిగా



తేడా ఉండేది కాదు. పైగా ఆయన నిబ్బరంగా ఉండేవారు. కానీ తన సతీమణితో కలిసి గణపతి చవితి వేడుకల్లో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసిన ఫోటోలో కేసిఆర్ అంతగా ఆరోగ్యంగా ఉన్నట్టు కనిపించడం లేదు. ఆయన ముఖం కూడా కాస్త నల్లగా మారిపోయింది. అంతేకాదు ముఖంలో కళ కూడా కనిపించడం లేదు. రాజకీయంగా కుటుంబ సభ్యుల మధ్య చోటు చేసుకుంటున్న వివాదాలు.. అనారోగ్య సమస్యలు గులాబీ దళపతిని ఇలా మార్చేస్తున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే గులాబీ మీడియా మాత్రం వాటిని ఖండిస్తోంది. గులాబీ దళపతి బలంగా ఉన్నారని.. దృఢంగా ఉన్నారని.. లేనిపోని వ్యాఖ్యలు చేసి అనవసరమైన వివాదాలకు కారణం కావద్దని సూచిస్తుంది.

### సెప్టెంబర్ 1న ఎన్టీఆర్ భరోసా

# పథకం పింఛన్ల పంపిణీకి సన్నద్ధం కావాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, ఆగస్టు 28 :** ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీ చేసేందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సంబంధించిన మరియు సివిల్ సప్లయిస్ సన్నద్ధతపై డిఆర్డీఏ పిడి శైలజ, ఎల్డిఎం, జడ్పి సిఈఓ, డిఎస్ఓ, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఏపిఎంలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం 30వ తేదీకల్లా బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకర్లతో మానిటర్ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులకు నమస్కారం చేస్తూ మంచి మాటలతో గౌరవంగా పలకరించి ఆడియో వినిపించి పెన్షన్లను అందజేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సన్నద్ధతపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ దుర్వినియోగం జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతినెల రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా జాగ్రత్తగా పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. దీర్ఘకాలిక సెలవులో వెళ్లిపోయిన సచివాలయ ఉద్యోగులకు సంబంధించిన నివేదిక అందించాలన్నారు. సివిల్ సప్లయిస్ సంబంధించి అన్ని ఎఫ్.పి షాపులకు పెండింగ్ లేకుండా రేషన్ సరుకులను వెంటనే అందజేయాలన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను పూర్తి చేయాలన్నారు. ఒకటో తేదీన ఎఫ్.పి షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

# బ్యాగ్ లిఫ్టింగ్ దోపిడీ ముఠా అరెస్ట్

- **252.5 బంగారు ఆభరణాలు స్వాధీనం...**
- **నలుగురు మహిళ ముఠా సభ్యులు అరెస్ట్ చేసిన రాయదుర్గం సర్కిల్ పోలీసులు**
- **రూరల్ సీఐ, మండలాల ఎస్ఐలను... అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్**








**రాయదుర్గం- సూర్య వాస్తవం, ఆగస్టు 28 :** బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు టార్గెట్ చేస్తూ, వారి బ్యాగులు లిఫ్టింగ్ దోపిడీలకు పాల్పడిన చిత్తూరు జిల్లా వాసులు.. ఆర్ సుమతి, గీత, రంజిత, బృంద అనే మహిళలను రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ వారి బృందంతో నిందితులను అరెస్ట్ చేశారు. గత 23వ తేదీన కళ్యాణదుర్గం బస్టాండ్ లో ఒంటరి మహిళ రాయనిస్తున్న బస్సులో ఆమెతోపాటు వీరు నలుగురు అదే బస్సులో ప్రయాణించారు , కనేకల్ క్రాస్ కు చేరుకున్నప్పుడు ఆమె దిగి ఎందుకు ప్రయత్నించగా , ఆమెను అడ్డుకొని బస్సు ముందుకు వెళ్లేలా చేశారు, నిర్మ్రుషలమైన ప్రదేశంలో బస్సు దిగి నిందితురాలు కు కత్తి చూపించి భయాందోళనకు బాధ్యతరాలను భయపెట్టి హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న బంగారు ఆభరణాలను 107.5 గ్రాముల బంగారు ఆభ రణాలు ( లాంగ్ చైన్ గాజులు డాలర్ చైన్ ఉంగరం కమ్ములు దోచుకున్నారు. దాదాపుగా ఈ సొత్తు విలువ 11 లక్షలు విలువ చేస్తున్నట్లు తెలిపారు. బస్సులో ప్రయా ణిస్తున్న ప్రయాణికులు టార్గెట్ చేస్తూ బ్యాక్ లిఫ్టింగ్ ముఠాలను జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు... రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, బొమ్మన హాల్స్ ఎస్సై నబి రసూల్, ఎస్సైలు నాగ మధు, పిఎస్ఐ నారాయణరెడ్డి ప్రత్యేక వీరిని శోధించి కనేకల్ మండలం ఎర్రగుంట క్రాస్ వద్ద ప్రత్యేక పోలీసు బృందం పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ బస్సులో ప్రయాణించేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండి, సాటి ప్రయాణికుల నమ్మిస్తూ మోసాలకి పాల్పడే ముఠాలు జిల్లాలో తిరుగుతున్నాయని.

విలువైన ఆభరణాలు తీసుకెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు ఎవరైనా తోడుగా వెంటబెట్టుకుని వెళ్లాలని ప్రజలకు ప్రయాణికులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అనంతరం రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ, బొమ్మనహల్ ఎస్ఐ నబి రసూల్, కనేకల్ ఎస్సై నాగమధు, ఎస్ఐ నారాయణరెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందించారు.

### కుటాగుళ్ల సంఘటన..

# మద్యం మత్తులో జరిగిన గొడవే...

- **ఇందులో రాజకీయాలకు తావులేదు**
- **వైద్యులు, సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వి. రత్న**






**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో -సూర్య వాస్తవం,ఆగస్టు 28:** కదిరి మున్సిపల్ పరిధిలోని కుట్టగుళ్లలో బుధవారం రాత్రి జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ వి.రత్న ఐఏఎస్ గురువారం కదిరి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. గొడవకు గల కారణాలను పోలీసు అధికారులతో ఆరా తీశారు. గొడవలో గాయపడి వార్డులో చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడారు . గొడవకు తీసిన కారణాలను కుటుంబ సభ్యులు, గాయపడిన వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని తాగిన మైకంలోనే మాపై దాడి చేశారని బాధితులు వారి కుటుంబ సభ్యులు ఎస్పీ ఎదుట తెలియజేశారు. అనంతరం ఈ సంఘటనలో గాయపడిన వైద్యులు సిబ్బందితో మాట్లాడి ఈ గొడవ జరిగిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.దీనిపై సమగ్ర విచారణ చేపట్టి ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వారికి భరోసా ఇచ్చారు. కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సంఘటన దురదృష్టకరమని, ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుం టామన్నారు. ఇందులో రాజకీయాలకు ఎలాంటి తావులేదని, కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుల గ్రామా నికి చెందిన ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ కారణంగానే బాధితులు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారన్నారు.ఆ సమ యంలో కొందరు వ్యక్తులు తాగిన మైకంలో ఆసుపత్రిలో ఉన్న వైద్యులు, సిబ్బందితో పాటు సెక్యూరిటీ గార్డు పై కూడా దాడికి పాల్పడ్డారని చెప్పారు.ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణపై రెండు కేసులు కేసు నమోదు చేయడంతో పాటు వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడి చేసిన దానిపై కూడా మరో కేసు నమోదు చేశామన్నారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఇలాంటివి జరిగినప్పుడు ప్రజలు వెంటనే 100 కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే వెంటనే పోలీసులు స్పందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. మద్యం మత్తులో జరిగిన ఘర్షణను కొన్ని మీడియా సంస్థల్లో రాజకీయ గొడవలని వచ్చిన కథనాలలో వాస్తవం లేదని ఇందులో ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదన్నారు .ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే పోలీస్ అవుట్ పోస్ట్ లలో సిబ్బందిని పెంచుతామని జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ,ఆర్డిఓ వివిఎస్ శర్మ, డి సి హెచ్ ఎస్ బి మధుసూదన్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ హుస్సేన్ నాగేంద్ర నాయక్ ,డి.ఎస్.పి శివ నారాయణస్వామి, ప్రభుత్వ వైద్యులు, సిఐలు, నారాయణరెడ్డి, నిరంజన్ రెడ్డి నాగేంద్ర, ఎస్సైలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సేవ పాక్వాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి



**రాయదుర్గం- సూర్య వాస్తవం, ఆగస్టు 28 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి దేశ రాజధాని ఢిల్లీ నేషనల్ పార్క్ లో సేవ పాక్వాడ కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన కార్యక్రమాలకు వర్క్ షాప్ లో పాల్గొనడం నా అదృష్టంగా భావించారు. దేశ ప్రధాని జన్మదిన వేడుకలకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు జన్మదిన పురస్కారాలు కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేశ బిజెపి నాయకులతో కలిసి ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

### ప్రత్యేక రక్షణ దళం కార్యాలయ భవనం కోసం

## స్థల పరిశీలన చేసిన జాయింట్ కలెక్టర్



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, ఆగస్టు 28 :** అనంతపురం గ్రామీణ మండలంలోని ఉప్పరపల్లి గ్రామం సర్వే నెంబర్ 19-8 లోని 2.50 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం కార్యాలయ ఆఫీస్ బిల్డింగ్ మరియు చిన్న శిక్షణ కేంద్రం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేందుకు ప్రతిపాదించిన భూమిని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలన చేశారు. గురువారం ఉప్పరపల్లి వద్ద ప్రతిపాదించిన సదరు భూమిని జెసి పరిశీలించి అన్ని వివరాలను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ మోహన్ కుమార్ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### వినాయకుని విగ్రహాల నిమజ్జనానికి

## చెరువులను తనిఖీ చేసిన అధికారులు





**గుత్తి- సూర్య వాస్తవం, ఆగస్టు 28:** గుత్తి అర్బన్ వినాయక చతుర్థి పండగ సంబరాలులో భాగంగా రేపటి రోజు అనగా 29.08.2025 నాడువినా యకుని విగ్రహాలు ని మజ్జన కార్యక్రమాలు నిర్వహణ ను ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిమజ్జ న కార్యక్రమాలు జరగాలని గుత్తి మున్సిపాలిటీ యందు గల విగ్ర హ స్థావరాల వద్ద విగ్రహ కమిటీ సభ్యులకు తెలియజేయి కార్యక్ర మం జరిగినది.ఈ కార్యక్రమంలో డి.యస్.పి శ్రీనివాసులు,సి.ఐ వెం కటేశ్వర్లు,మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా,తాసిల్దార్ పు ణ్యవతి,యస్.ఐలు సురేష్,గౌత మ్,మున్సిపల్ డి.ఈ.ఈ హేమ చంద్ర కుమార్,శానిటరీ ఇన్స్ పెక్ట ర్ మహబూబ్ బాషా,పోలీసు శా ఖాధికారులు సిబ్బంది,రెవెన్యూ శాఖాధికారులు సిబ్బంది,మున్సి పల్ అధికారులు సిబ్బంది,వినా యక కమిటీ సభ్యులు పాల్గొన్నా రు.కటిక బజారు వినాయక గుడి కమిటీ వారి కార్యక్రమంలో పాల్గొ నిన అధికారులను మర్యాద పూ ర్వకంగా సత్కరించారు.కటిక బ జారు యందు గల ప్రతిష్టాత్మక మైన పురాతన వినాయక గుడి యందు ప్రత్యేక పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు అనంతరం విగ్రహాలను నిమజ్జనం చేయు తు రకపల్లి చెరువు,సూరసింగన పల్లి చెరువుల యందు ఏర్పాట్లను త నిఖీ చేసి కార్యక్రమమును ఎటు వంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా పట్టణ ప్రజలకు, మున్సిపల్ అధికారులకు,రెవె న్యూ అధికరులకు,విద్యుత్ శాఖ అధికారులకు డి.యస్.పి శ్రీనివా సులు సూచించారు.

## కౌలేపల్లిలో భేటీ బచావో.. భేటీ పడావో

**కదిరి -సూర్య వాస్తవం, ఆగస్టు 28 :** బేటి బచావో బేటి పదావో కార్యక్రమంలో భాగంగా గురువారం కదిరి మండలం కదిరి ప్రాజెక్టు పరిధిలోని కౌలేపల్లి కోటర్స్‌లో. ఆడపిల్ల పుట్టిన సందర్భంగా తల్లిదండ్రుల తో ఇంటిదగ్గర మొక్క నాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడబిడ్డ చదువు వృక్షం వలె దినది నాభివృద్ధి చెందాలని పేర్కొన్నారు ఆడబిడ్డ చదువుకుంటే ఆ ఇంటికి వెలుగని అన్నారు వృక్షం వలె ఆడపిల్లలు పెరిగి ప్రగతి సాధించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మమత ,అంగన్వాడి కార్యకర్తలు సువర్ణ, చంద్రకళ, హేమలత పాల్గొన్నారు.



## దాడి చేసినవారు ఎంతటి వారైనా ఉపేక్షించం

**-ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



**కదిరి -సూర్య వాస్తవం, ఆగస్టు 28:** కదిరి మున్సిపల్ పరిధిలోని కుట్టాగుల్ల గ్రామంలో జరిగిన సంఘటన దురదృష్టకరమని ఇందులో దాడికి తెగబడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కరాకండిగా చెప్పారు కుట్టగుల్లలో జరిగిన దాడిలో గాయపడి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు గిరి నాయక్ చంపా నాయక్ లను ఎమ్మెల్యే పరామర్శించి జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకుల మధ్య మద్యం మత్తులో జరిగిన సంఘటనకు తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు తప్పతాగి గొడవపడిన సంఘటన మాత్రమే ఇది అని చెప్పారు విధి నిర్వహణలో ఉన్న వైద్యులతో పాటు వైద్య సిబ్బందిపై తాగిన మైకంలో యువకులు కొందరు దాడి చేయడం దురదృష్టకరమన్నారు ప్రభుత్వాసుపత్రిలో జరిగిన సంఘటనపై పూర్తి వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ హుస్సేన్, వైద్యులు నాగేంద్ర నాయక్ తో పాటు మరికొందరిని అడిగి తెలుసుకున్నారు.

## రెవెన్యూ అధికారుల మోసం

**- విషం తాగి మహిళ ఆత్మహత్యాయత్నం....**



**మదనపల్లె -సూర్య వాస్తవం, ఆగస్టు 28:** సొంత బంధువులు మోసం చేయడమే కాకుండా చివరికి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో విసిగిపోయిన ఓ మహిళ విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఈ సంఘటన గురువారం రామ సముద్రం మండలంలో జరిగింది. బాధితురాలి కథనం మేరకు.. మదనపల్లె మండలం, కొత్తవారిపల్లె గ్రామం, గాజులవారిపల్లెలో ఉంటున్న కృష్ణప్ప కు, రామసముద్రం మండలం, బలిజిపల్లెలో రెండు ఎకరాలకు పైగా వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమిని తన అన్న గజ్జల వెంకటరమణ, ఆయన కొడుకు గజ్జల సీతప్ప కబ్జాచేసి స్వాధీనంలో ఉంచు కొన్నారని కృష్ణప్ప కుమార్తె మంజుల ఆరోపించింది. తన తండ్రి పేరుతో ఉన్న భూమిని తనకు భాగం ఇవ్వకుండా అన్న సీతప్ప వేదిస్తున్నాడని, ఏడాదిన్నర కాలంగా పలుమార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికతో పాటు, తహశీల్దార్ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. డబ్బు, అధికార బలానికి తలొగ్గిన రెవిన్యూ అధికారులు సీతప్పకే వత్తాసు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. గురువారం భూ సర్వే చేస్తున్నామని పిలిచిన అధికారులు సీతప్ప అడ్డు వస్తున్నాడన్న సాకుతో సర్వే చేయకుండా వెనుదిరిగారని, ఇలా పలుమార్లు సర్వే చేస్తామని వచ్చి, సీతప్ప కే వత్తాసు పలుకుతూ సర్వే చేయకుండానే వెనక్కి వెళ్లిపోతూ మాకు తీరని అన్యాయం చేస్తున్నారని చెప్పింది. తమకు ఇక న్యాయం జరగదనే విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలిపింది. బాధితురాలిని కుటుంబీకులు వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రెవెన్యూ అధికారులు స్పందించి ఇప్పటికైనా బాధితురాలు మంజులకు న్యాయం చేస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

## ' సేనతో సేనాని' సభను విజయవంతం చేయండి

**- జన సైనికులకు పిలుపునిచ్చిన నియోజకవర్గ జనసేన నేత డాక్టర్ నరేష్**



**కుప్పం -సూర్య వాస్తవం, ఆగస్ట్ 28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో 2024 సార్వత్రిక ఎన్నికల్లో 21కి21 సీట్లు గెలిచి వంద శాతం ఫలితాలతో జనసేన పార్టీ చారిత్రాత్మక విజయం సాధించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే జనసేన పార్టీ రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేసేందుకు సన్నాహాలు చేస్తుంది.ఆ పార్టీ అధ్యక్షులు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈనెల 28 నుండి 30వ తేదీన విశాఖ పట్నంలో జరగబోయే" సేనతో సేనాని" సభ నిర్వహిస్తున్నారు.ఈ తరుణంలో చిత్తూరు జిల్లా నుండి క్రియాశీలక సభ్యులు,జనసైనికులు, జనసేన నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని సభని దిగ్విజయం చేయాలని కుప్పం నియోజకవర్గ జనసేన నేత డాక్టర్ నరేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత జనసేనాని పవన్ కళ్యాణ్ దాదాపు 14వేల పై చిలుకు క్రియాశీలక వాలంటీర్లతో ముఖాముఖిగా మాట్లాడే ఈ గొప్ప కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరుతూ భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం కావాలని తెలిపారు. జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన కీలక పాత్ర పోషించబో తోందని దీని కోసం జనసైనికులందరూ కృషి చేయాలని అన్నారు. ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు వైజాగ్ లో జరిగే "సేనతో సేనాని" సభను కలిసి విజయవంతం చేయడానికి కుప్పం నియోజకవర్గ జనం సైనికులు కదలి రావాలని కోరారు.

## సంచారజాతుల విముక్తి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**- బీజేపీ డిఎన్‌టి అధ్యక్షులు దొమ్మర శ్రీనివాసులు**



**చెన్నూరు-సూర్య వాస్తవం, ఆగస్టు 28:** ఈనెల 30వ తేదీన విజయవాడలోని ది వెన్యూ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సంచారజాతుల విముక్తి దినోత్సవాన్ని జయప్రదం చేయడం కోసం సంచార జాతులు, ఓ బి సిలు, వెనుకబడిన బీసీలు, తరలి రావాలని బిజెపి డి ఎన్ టి జిల్లా అధ్యక్షులు దొమ్మర శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన గురువారం చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగాల గోపి శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈనెల 30వ తేదీన విజయవాడలోని ది వెన్యూ ఫంక్షన్ హాల్ లో సంచారజాతుల విముక్తి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అట్టడుగు వర్గానికి చెందిన సంచార జాతులు, ఓబీసీలు, వెనుకబడిన బీసీలు అందరూ సమైక్యంగా సంచార జాతుల విముక్తి దినో త్సవాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం సంచార జాతులకు, అలాగే వెనుకబడిన ఓ బి సి, బీసీ లకు ఇచ్చే ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి అవగాహన కలిగించడమే కాకుండా ఆ సంక్షేమ పథకాలను ఏ విధంగా పొందాలి ఎలా సద్వినియోగం చేసుకోవాలి వంటి విషయాలపై ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అయితే కొంత మంది సంచార జాతుల వారికి ఈ పథకాల విషయం తెలియదని, వాటిని ఏ విధంగా ఉపయోగిం చుకోవాలో కూడా తెలుసుకోలేని పరిస్థితులలో సంచార జాతులు ఉన్నాయని, అలాంట వారికి ఇలాంటి వేదికల ద్వారా అవగాహన కల్పించడమే కాకుండా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు వర్తించే విధంగా తామంతా కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున సంచార జాతులు తరలి రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఓ. బి.సి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మావతి భాయి ఓ బి సి అధ్యక్షులు ప్రభు కుమార్. మంజుల రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలలో మట్టి వినాయక ప్రతిమలను వినియోగిద్దాం

**- పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదాం**
**- మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన వైసీపీ నాయకులు**





**చెన్నూరు - సూర్య వాస్తవం, ఆగస్టు 28:** గణేష్ ఉత్సవాలలో మట్టి వినాయక ప్రతిమలను వినియోగిద్దాం పర్యావరణ పరిరక్షణలో మనమంతా భాగ్యస్వామ్యం అవుదామని వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి తెలిపారు. గురువారం వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పోచం రెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి ఆదేశాల మేరకు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని చెన్నూరు రెండవ సెగ్మెంట్‌లో గల 7,8,9,10 వార్డులకు సంబంధించి శివాలయం వీధిలో వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలిసి గుమ్మల సాయి కుమార్ రెడ్డి మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో మన మంతా భాగస్వామ్యం కావాలని అందుకే మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను మాత్రమే వినియో గిద్దామని, ప్లాస్టిక్ రహిత సమాజానికి తోడ్పడదామని ఆయన అన్నారు. మనమందరం గణేష్ ఉత్సవాలలో పర్యావరణ సహిత మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రజల్లో ప్రోత్సహిస్తూ, వారికి అవగాహన కలిగే విధంగా ఆవరణంలో ప్లాస్టిక్ వల్ల ఏర్పడే ఇబ్బందులను గురించి వివరించాలని ఆయన కోరారు. ఇలాంటి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వల్ల నష్టాలను గురించి ఆయన వివరించారు. వీటివల్ల చెరువులు, నదులు ఇతర జన వనరులు కాలుష్యం కావడంతో, తద్వారా ఎన్నో జీవరాసులకు ప్రాణహాని కలుగుతున్నదని ఆయన తెలియజేశారు. మట్టి విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిం చగలమని ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు చీర్ల సురేష్ బాబు, టిఎన్ చంద్రరెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు రవీంద్ర రెడ్డి( మెడికల్ రవి) మండల రైతు సంఘం అధ్యక్షులు యరసాని నిరంజన్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల విస్తరణకు భూసేకరణ వేగవంతంగా చేయాలి : జిల్లా కలెక్టర్



**శ్రీసత్య సాయి జిల్లా బ్యూరో- సూర్యవాస్తవం ,ఆగస్టు 28:** జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణ, అటవీ, పర్యావరణ అభ్యంతరాలు, లీగల్ క్లియరెన్స్ ప్రక్రియలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబందిత అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్సు హాల్ లో జాతీయ రహదారుల విస్తరణకు భూసేకరణ, సోలార్ పార్క్ లకు ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు భూములను కొనుగోలు చేసి.. భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయడం జరుగుతోందన్నారు.

అలాగే.. రోడ్డు విస్తరణ ప్రాజెక్టు పనులకు సంబంధించిన ప్రతిపాధనలు, అనుమతులకు సంబంధించిన ఫైళ్లను రెవెన్యూ అధికారులు వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే ఫారెస్ట్, పర్యావరణ అభ్యంతరాలు, సవాళ్లు, కోర్టు కేసులు సంబందిత అంశాలను దాదాపుగా అధిగమిం చామన్నారు. కాగా.. ఇంకా పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో సోలార్ ప్రోజెక్టుల ఏర్పాటుకు భూసేకరణ వేగవంతం చేయాలని సంబంధిత అధి కారులు, తహసీల్దార్ లను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ముత్తవలకుంట, రామగిరి భూ బదిలీ ప్రతి పాదనలు ఆగస్టు 30లోపు క్లియర్ చేయాలి.మడకశిర పరిధిలో 1300 ఎకరాల ప్రతిపాదన భూమి డేటా సిద్ధంగా ఉంది ఒక నెలలో పూర్తి చేయాలి.

11-09-2025 నాటికి పురోగతి నివేదించాలి. కుంట మండలంలో 16,000 ఎకరాల భూమిని ఆగస్టు 30లోపు సర్వే పూర్తి చేయాలి. ఈ కార్యక్రమంలో.. పుట్టపర్తి, ధర్మవరం ఆర్డీవోలు సువర్ణ, మహేష్, ఎస్డిసి రామసుబ్బయ్య, ఎన్ హెచ్ ప్రాజెక్టుల ప్రనిధులు, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వ్యాపార సౌలభ్యానికి
# జిల్లా యంత్రాంగం చేయూతనందిస్తుంది

**- మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి**




**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, ఆగస్టు 28**
సులభతర వ్యాపారంపై భారత ప్రభుత్వం నిర్వహించే సర్వేలో సానుకూల స్పందన వల్ల రాష్ట్రానికి మరియు అన్నమయ్య జిల్లాకు మరిన్ని పెట్టుబడులు సాధ్యమని, అన్నమయ్య జిల్లాలో వ్యాపార సౌలభ్యానికి జిల్లా యంత్రాంగం చేయూతనందిస్తుందని, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి అధ్యక్షతన బిజినెస్ రిఫార్మ్ యాక్షన్ ప్లాన్ 2024 అవుట్ రీచ్ కార్యక్రమాన్ని జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తూ, దేశవ్యాప్తంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (%ఝుంవ శీట ణశీఱఅస్త్ర దీబంఱఅవం%) లో అగ్రస్థానాన్ని సాధించిందని గుర్తు చేశారు. 2016 నుండి 2020 వరకు వరుసగా మొదటి స్థానంలో నిలిచిందని, 2022లో టాప్ అచీవర్ గా రాష్ట్రంగా గుర్తింపు పొందిందని తెలిపారు. సులభతర వ్యాపారం చేయడంలో మన రాష్ట్రం ముందంజలో ఉండడం వల్ల కేంద్ర ప్రభుత్వ సహకారం, నూతన పెట్టుబడులు నూతన సంస్థలు రాష్ట్రానికి వస్తాయని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగడం, మార్కెట్ విస్తరణ జరుగుతుందన్నారు. రాష్ట్రానికి మంచి ర్యాంకింగ్ రావాలి అంటే వ్యాపారాలు చేస్తున్నవారు మంచి అభిప్రాయాలు తెలియజేయాలన్నారు. భారత ప్రభుత్వం తరఫున డిపిఐఐటి నిర్వహించే సర్వేలో సంస్కరణల ద్వారా చేయూత పొంది వ్యాపారాలు చేస్తున్నవారు సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి కె. కృష్ణ కిశోర్, కేపీఎంజీ ప్రతినిధి రవి తేజ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న బి ఆర్ ఏ పి 2024 లో 435 సంస్కరణలు అమలులో ఉన్నాయని, వీటిలో సింగిల్ విండో వ్యవస్థ బలోపేతం, స్పాట్ అప్రూవల్స్, ఆటో రెన్యువల్స్, టెంపరరీ ఎలక్ట్రిసిటీ, సివరేజ్, ఎక్సైజ్ అనుమతులు వంటి అనేక ఆన్‌లైన్ సర్వీసులు ప్రవేశపెట్టబడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ సంఘాలు, సింగిల్ డెస్క్ యూజర్స్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం..





**అనంతపురం – సూర్య వాస్తవం, ఆగస్టు 28:** అనంతపురం పట్టణంలోని స్థానిక వినాయక చవితి సందర్భంగా నీరుగంటి వీధి యూత్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రజలు, యువత సుమారు 700 మంది చురుకుగా పాల్గొన్నారు. అవసరమైన వారికి ఈసీజీ, బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.యువతలో సేవాభావం పెంపొందించేందుకు ఇలాంటి శిబిరాలు మరింత అవసరమని వారు పేర్కొన్నారు. నీరుగంటి వీధి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితంగా వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో నీరుగంటి వీధి యూత్ సభ్యులు నాగార్జున, యతీష్ సింగ్, రాజేంద్రప్రసాద్, జస్వంత్, సుదర్శన్, రఫీ, చిన్న, చందు, రహీం ,సాయి, అనిల్, రితీష్, కుళ్ళాయి, అశ్వత్ , రుద్ర తదితరులు పాల్గొన్నారు

## మిద్ది పైన బట్టలు ఆరేస్తూ
# కింద పడ్డ మహిళ మృతి



**మదనపల్లె – సూర్య వాస్తవం, ఆగస్టు 28:** ప్రమాదవశాత్తు మిద్దె పై నుంచి కింద పడి గాయపడ్డ మహిళ గురువారం రాత్రి మృతి చెందింది. మదనపల్లె మండలం, కోళ్ల బైలు గ్రామం, బాబుకాలనీలో శనివారం మధ్యాహ్నం రామకృష్ణ భార్య గంగాదేవి(56) బట్టలు ఉతికి మిద్దిపైన ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడింది. తీవ్రంగా గాయపడటం తెలిసిందే. ఆమెను కుటుంబసభ్యులు వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించి, చికిత్స అనంతరం రుయాకు తరలించారు. అక్కడ ఆమె మృతి చెందినట్లు తాలూకా సీఐ కళా వెంకటరమణ గురువారం రాత్రి తెలిపారు.

## ప్రత్యేక ఆకర్షణలో
## ఉత్సవ సమితి వినాయకుడు



**అనంతపురం – సూర్య వాస్తవం, ఆగస్టు 28:** అనంతపురం నగరం లోనిస్థానిక వేణుగోపాల్ నగర్ లో కొలువు తిరిన వినాయకుడిని దర్శించుకునేందుకు నగరవాసులు, పిల్లలు ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారు. కాలనీ వాసులు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణి చేశారు.గణపతి నవరాత్రుల సమయంలో చిన్న పిల్లలు ఎంతో ఉత్సాహంగా, సరదాగా డాన్స్‌లు చేస్తూ గణపతిని కొలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, సురేష్, వెంకటేష్, భాస్కర్, సాయి కుమార్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఆలోపతితో పాటు..
# ఇతర వైద్య సేవలు

**అనంతపురం – సూర్య వాస్తవం:**
ఏపీలో ఆయుష్ వైద్య సేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ అన్నారు. ఆయుర్వేద, హోమియో, యూనాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగా ఏర్పాటుచేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసింది.

ఈ క్రమంలోనే రాష్ట్రంలోనే తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల వైజాగ్ లో రాబోతుంది. ఇందులో 2026?27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కాబోతున్నాయి. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవుతున్నాయి. అలాగే... విశాఖ నగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగ శాల కూడా రాబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం.. 2016?17లో నేచర్ క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్య కళాశాల), రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యాయని వైద్య శాఖ ప్రకటన రిలీజ్ చేసింది. కేంద్రం నుంచి మూడు సంవత్సరాల తరువాత నిధుల విడుదల అవుతున్నాయనీ దీనివల్ల ఆయుష్ వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని మంత్రి సత్యకుమార్ అన్నారువిశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వైఎస్) కోర్సులో తరగతులు ప్రారంభంకానున్నాయి.

బీఎన్ వైఎస్ కోర్సులో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపనుంది. ఈ కళాశాల పక్కనే.. రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడకలతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మాణపనులు కూడా పూర్తయ్యేద శలో ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ప్రజలకు త్వరలోనే అందుబాటులోనికి వస్తాయి. వీటి ఆధారంగా కేంద్రం అడ్మిషన్స్ కు అనుమతి ఇస్తునీది. గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ అయినందున అడ్మిషన్స్ త్వరగా స్టార్ట్ చేయడానికి వెసులుబాటు ఉంది.నేచర్ క్యూర్ వైద్య కళాశాల ఏర్పాటుకు తగ్గట్లు ప్రత్యేకంగా నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 50 పడకలతో ఈ ఆసుపత్రి ఏర్పాటుపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.

సుమారు రూ.16 కోట్లు కేంద్రం నుంచి రానున్నాయి.విశాఖలోని శొంత్యాం ప్రాంతంలో సుమారు రూ.6 కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ, డ్రగ్ టెస్టింగ్ లేబరోరేటరీల భవన నిర్మాణాలు పూర్తికావొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు రూ.5 కోట్లతో పరికరాలు, యంత్రాలు, ఇతర వాటి కొనుగోళ్ల ప్రక్రియ జరగనుంది.కాకినాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో 50 పడకలతో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోళ్లు జరుగుతున్నాయి. మూడు నెలల్లోగా ఈ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందుబాటులోనికి రానున్నాయి.నేషనల్ ఆయుష్ మిషన్ కింద కాకినాడలో ఆయుర్వేద వైద్య కళాశాల, శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటుఆమోదం కోసం కేంద్ర ఆయుష్ శాఖకు ప్రతిపాదనలు పంపినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ వెల్లడించారు. ధర్మవరంలో ఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా ఉండాల్సిన ఆయుర్వేద ఆసుపత్రిని 50 పడకలతో ఏర్పాటుచేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. మంత్రి సత్యకుమార్ ధర్మవరం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## గణేష్ విగ్రహం వద్ద నిలబడ్డ
## బాలున్ని ఢీకొట్టిన బైక్

**- పరిస్థితి విషమం**



**మదనపల్లె – సూర్య వాస్తవం, ఆగస్టు 28:** గణేషుని మంటపం వద్ద నిలబడి ఉన్న బాలున్ని బైక్ ఢీ కొట్టడంతో, అతని పరిస్థితి విషమంగా మారింది. ఘటనపై మదనపల్లె తాలూక పోలీసులు, బాలుని కుటుంబీకుల తెలిపిన వివరాలు.. మదనపల్లె - నిమ్మనపల్లె రోడ్డు బసినికొండ పంచాయతీ ఆఫీసు సమీపంలో స్థానిక ప్రజలు వినాయక చవితి సందర్బంగా ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద గంగాధర కొడుకు అజయ్ కుమార్(10) నిలబడి ఉండగా ఓ గుర్తు తెలియని ద్విచక్ర వాహనం బాలున్ని ఢీకొట్టి వెళ్ళిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాలున్ని కుటుంబీ కులు స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రి తరలించారు. పరిస్థితి విషమించడంతో డాక్టర్లు తిరుపతికి రేఫర్ చేశారు.

## కమ్మూరు వినాయక చవితి
## వేడుకలో అన్నదానం





**అనంతపురం – సూర్య వాస్తవం, ఆగస్టు 28:** కూడేరు మండలం కమ్మూరు గ్రామంలోని కమ్మూరు కింగ్స్ యూత్ ప్రతి ఏటా వినాయక చవితి పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ.ఈ ఏడాది వినాయక మండపం ప్రాంగణంలో కమ్మూరు కింగ్స్ యూత్ సభ్యులు పెన్నప్పగారి శివ కుమార్, రాకేష్, నరేష్ రెడ్డి, పెనకచర్ల పోతురాజు , నితీష్ కుమార్, పెనకచర్ల జయరాం, గణేష్ రెడ్డి, అంజన్ రెడ్డి, పెన్నోబులేషు, ఓము , చింతాకు వన్నురప్ప , తలారి కార్తీక్, కూడేరు మండల వాల్మీకి యూత్ ప్రెసిడెంట్ వీర బ్రహ్మయ్య వీరందరి సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషం.ఈ సందర్భంగా అన్నదానం చేస్తున్న సభ్యులను స్థానిక ప్రజలు అభినందిస్తూ వారు ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకమని కొనియాడారు.








# 'మాస్ జాతర' చిత్రం వాయిదా

హైదరాబాద్ బ్యూరో : కాస్త ఆలస్యమైనా అసలుసిసలైన మాస్ పండుగను థియేటర్లలో తీసుకొస్తామని నిర్మాతలు హామీ ఇచ్చారు. మాస్ మహారాజా రవితేజ అభిమానులతోపాటు, సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మాస్ జాతర' చిత్రం ఆగస్టు 27వ తేదీన థియేటర్లలో విడుదల కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇటీవల పరిశ్రమ వ్యాప్తంగా జరిగిన సమ్మెలు, కీలకమైన కంటెంట్‌ను పూర్తి చేయడంలో ఊహించని జాప్యం కారణంగా..

సినిమాను అనుకున్న తేదీకి సకాలంలో సిద్ధం చేయలేకపోయామని నిర్మాతలు అధికారికంగా తెలిపారు. కంగారుగా సినిమాని విడుదల చేయడం కంటే.. కాస్త సమయం తీసుకొని అత్యుత్తమ చిత్రంగా మలిచి, ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మాతలు స్పష్టం చేశారు. మాస్ జాతార చిత్రాన్ని అసలైన పండుగ సినిమాగా తీర్చిదిద్దడానికి ప్రతి విభాగం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని, ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని నిర్మాతలు తెలిపారు.



కొత్త విడుదల తేదీ ఇంకా ఖరారు కానప్పటికీ, త్వరలోనే ప్రకటన వస్తుందని పేర్కొన్నారు. అభిమానులు నిరీక్షణకు బహుమానంగా త్వరలో ఆశ్చర్యకర కంటెంట్ రాబోతుందని నిర్మాతలు హామీ ఇచ్చారు.

## నేను ఫోటోలు
# తీసేవాళ్లను నమ్మను.. నటి ఫికర్!



నేను ఫోటోలు తీసేవాళ్లను నమ్మను.. కొన్ని ఫోటోలను తీసి ఉద్దేశపూర్వకంగా వాటిని జూమ్ చేయడం ద్వారా సంచలనాలను సృష్టించాలని అనుకుంటారు అని అన్నారు కృతి సనోన్. తాను పొట్టి దుస్తుల్లో ఉన్నప్పుడు ఫోటోగ్రాపర్లు తనను రకరకాల కోణాల్లో ఫోటోలు తీసేందుకు ఆరాటపడతారని, కానీ తాను వేదికలపైకి వెళ్లినప్పుడు తన సహచరులను తనకు ముందుగా నిలబడాలని రెక్వెస్ట్ చేస్తానని కూడా కృతి చెప్పింది. వారు చూసే కోణం తప్పుడు కోణం.. ఉద్దేశపూర్వకంగా అలాంటి ఫోటోలు తీస్తారు! అని కూడా కృతి అన్నారు. సినీరంగంలో ఎదగాలనుకున్న నటీమణులకు ఇలాంటి వ్యక్తుల వల్ల సమస్యలు తలెత్తుతాయని కూడా తెలిపారు. అయితే సెలబ్రిటీల గోప్యతను కాపాడే విషయంలో హాలీవుడ్ మీడియా పద్ధతిగా ఉంటుందని కూడా కృతి కితాబిచ్చింది. ఓసారి ప్రియాంక చోప్రా గౌన్ వేదికపైనే జారిపోతుండగా, ఆ సమయంలో తన గౌరవాన్ని కాపాడుతూ అంతర్జాతీయ మీడియా దానిని షూట్ చేయలేదని చెప్పింది. కానీ భారతీయ మీడియా అలా కాదు. శరీర అందాలను హైలైట్ చేయాలని తహతహలాడుతుంది. వీటిని మీడియాలు స్పెషల్ స్టోరీలుగా వేస్తారు.

అయినా మీడియా, సెలబ్రిటీల మధ్య పరస్పర గౌరవం ఉండాలి! అని కృతి పేర్కొంది. అసలు మీడియాలు మహిళలను ఎలా చూస్తాయో చెప్పాలని కూడా కృతి ఈ సందర్భంగా కోరారు. ఇది త్రోబ్యాక్ వీడియో అయినా జోరుగా వైరల్ అవుతోంది. మహిళల రక్షణ, గోప్యత, గౌరవం గురించి కృతి మాట్లాడిన విషయాలు అందరికీ నచ్చాయి. కృతి సనోన్ తో పాటు ఇటీవలి కాలంలో పలువురు యువనటీమణులు ఇండస్ట్రీలో సమస్యలపై బహిరంగంగా చర్చిస్తూ చర్చల్లోకొస్తున్నారు. కాక్ టైల్ 2, తేరే ఇష్క్ మే అనే రెండు భారీ చిత్రాల్లో కృతి సనోన్ నటిస్తోంది.



# సిఫ్ట్ కౌర్‌కు స్వర్ణం



## - ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్

షైమ్‌కెంట్(కజకిస్తాన్): ఆసియా షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో భారత్‌కు మరో స్వర్ణ పతకం లభించింది. మంగళ వారం జరిగిన మహిళల 50మీ. రైఫిల్-3 పొజిషన్‌లో సిఫ్ట్ కౌర్ శర్మ బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే ఆషి చౌక్సే, అంజుమ్ మౌద్గిల్‌తో కలిసి టీమ్ స్వర్ణ పతకాన్ని గెలుచుకోవడంలోనూ సిఫ్ట్ కౌర్ కీలకపాత్ర పోషించింది. వ్యక్తిగత విభాగంలో కౌర్ 459.2పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా.. చైనాకు చెందిన యుజీ యాంగ్ 458.8పాయింట్ల తో రెండోస్థానానికే పరిమితమై రజత పతకం గెలుచుకుంది. ఫైనల్ 2 షాట్స్‌కు ముందు సిఫ్ట్ కౌర్ 0.3పాయింట్లు సాంగ్రా యాంగ్ కంటే వెనుకబడి ఉంది. కానీ చివరి రెండు రౌండ్‌లలో 9.6, 10.0స్కోర్‌తో అగ్రస్థానంలోకి దూసుకొచ్చింది. మరోవైపు యాంగ్ చివరి షాట్‌కు ముందు 8.7పాయింట్లకే పరిమితం కాగా.. చివరి రౌండ్‌లో రాణించి 10.2పాయింట్లు సాధించినా.. సిఫ్ట్ కౌర్ 0.4పాయింట్ల ఆధిక్యతలో నిలిచి స్వర్ణ పతకాన్ని ఎగరేసుకుపోయింది. జపాన్‌కు చెందిన మిసాకి నోబాటా 448.2పాయింట్లతో కాంస్య పతకాన్ని సాధించింది. ఫైనల్‌కు చేరిన మరో భారత షూటర్ ఆషీ చౌక్సే 402.8పాయింట్లతో 7వ స్థానానికే పరిమితమైంది.

టీమ్ విభాగంలో సిఫ్ట్, ఆషి, అంజుమ్‌లతో కూడిన 1753పాయింట్ల తో అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకం చేజిక్కించుకోగా.. జపాన్ (1750పాయింట్లు), కొరియా (1745పాయింట్లు) రజత, కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాయి. దీంతో 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు దక్కిన పతకాల సంఖ్య 50కు చేరింది. ఇందులో ఏకంగా 29 స్వర్ణ పతకాలు ఉండడం విశేషం.




## టీమ్ ఇండియాకు కొత్త స్పాన్సర్..
# రంగంలో దిగ్గజ ఆటో మేకర్

ఏడాదికి రూ.358 కోట్లు... ఇదేదో సాధారణ ఒప్పందం కాదు.. ప్రపంచంలోనే అత్యంతా ఆదరణ ఉన్న టీమ్ ఇండియా డ్రీమ్ 11 సంస్థ స్పాన్సర్ షిప్ ప్రస్తుత విలువ. ఇంకా ఏడాదికి పైగా సమయం ఉంది. కానీ, ఇంతలో ఆల్ లైన్ గేమ్ లను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో వైదొలగాల్సి వచ్చింది. ఈ క్రమంలో బీసీసీఐ కొత్త స్పాన్సర్ ను వెదుక్కోవాల్సి వస్తోంది. ఆసియా కప్ ముంగిట.. టి20 ఫార్మాట్లో ఆసియా కప్ సెప్టెంబరు 9 నుంచి జరగనుంది. ఇదే సమయంలో డ్రీమ్ 11 వైదొలగడంతో అసలు స్పాన్సర్ లోగో లేకుండానే టీమ్ ఇండియా ఆడాల్సి వస్తోంది. ప్రపంచంలోనే అత్యంత ధనిక బోర్డుకు చెందిన జట్టు ఖాళీ జెర్సీతో మైదానంలోకి దిగడం ఆశ్చర్యం కలిగించే విషయమే. ఇప్పటికిప్పుడు ప్రయత్నాలు మొదలైనా కొత్త స్పాన్సర్ లభించడం కష్టమే. తాత్కాలికంగా ఆసియా కప్ వరకు ఒక స్పాన్సర్ ను దొరకబట్టే ఆలోచన ఉండొచ్చు. మరోవైపు డ్రీమ్ 11తో ఒప్పందం ముగిసిందని, కొత్త స్పాన్సర్ ను వెదుకుతున్నామని బీసీసీఐ కార్యదర్శి సైకియా తెలిపారు. డ్రీమ్ 11కు బాధ్యత లేనట్లే... మై11 కూడా ఔటే... టీమ్ ఇండియా స్పాన్సర్ గా ఒప్పందం ప్రకారం.. ఏడాది గడువున్నప్పటికీ డ్రీమ్ 11 వైదొలగింది. అయితే, దీనికి ఆ సంస్థపై చర్యలు ఉండవు. ఎందుకంటే.. కేంద్ర ప్రభుత్వ కొత్త నిబంధనల ప్రకారమే తప్పుకోవాల్సి వచ్చింది కాబట్టి. డ్రీమ్ 11 మాత్రమే కాదు..

మరో గేమింగ్ సంస్థ మై11 సర్కిల్ ఐపీఎల్ స్పాన్సర్ గా వైదొలగడం ఖాయమే. ఏడాదికి రూ.125 కోట్లు చొప్పున ఐదేళ్లకు మై11 సర్కిల్ ఒప్పందం చేసుకుంది. రేసులో ఆటో దిగ్గజం టీమ్ ఇండియా స్పాన్సర్ షిప్ రేసులో జపాన్ కు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం టయోటా ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఫైనాన్షియల్ టెక్నాలజీ స్టార్టప్ కూడా రేసులో ఉందని తెలుస్తోంది. అయితే, బిడ్డింగ్ ఇంకా మొదలు కాలేదు. ఆ ప్రక్రియ మొదలయ్యే సమయానికి ఎవరు ముందుకొస్తారో చూడాలి.

### విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన

# అమరులకు ఘన నివాళులు...

- విద్యుత్ సంస్కరణలు రద్దు చేయాల్సిందే
- స్మార్ట్ మీటర్ల బిగించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి
- వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ




**అనంతపురం - సూర్య వాస్తవం, ఆగస్టు 28:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గిస్తామని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని సంస్కరణలను రద్దు చేసుకొని తీరాల్సిందేనని డిమాండు చేశారు. 2వేల సవంత్సరం ఆగష్టు 28న అప్పటి ప్రభుత్వంలో నున్న నారా చంద్రబాబు నాయుడు పాలనలో విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారి వర్ధంతి సభను వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం అనంతపురం జిల్లా కేంద్రంలోనీ క్లాక్ టవర్ వద్ద ఘనంగా నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి వామపక్ష పార్టీల నాయకులు నాగరాజు చంద్రశేఖర్ రఘు మాట్లాడుతూ 25 సంవత్సరాల కిందట నాటి , నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్ కేంద్రంగా జరిగిన విద్యుత్ ఉద్యమంలో ముగ్గురి ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారని గుర్తు చేశారు. విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గిస్తామని నమ్మబలికిన తండ్రి కొడుకులు చంద్రబాబు లోకేష్ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ వెళ్లిన బాటలోనే వీళ్లు కూడా పయనిస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలపై రూ. 15400 కోట్లు విద్యుత్ చార్జీల భారాన్ని మోపారని మరో 12 వేల కోట్ల భారం పెట్టబోతున్నారని ప్రజా ఉద్యమం తప్పదని నారాయణస్వామి హెచ్చరించారు. విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపుతుండడం పై మండిపడ్డారు.

2000 సంవత్సరంలో చంద్రబాబు విద్యుత్ ఉద్యమకారులను పొట్టన పెట్టుకు న్నారని పదేళ్లపాటు అధికారానికి దూరమయ్యారని గుర్తు చేశారు. తిరిగి అదే తప్పు చేస్తున్నాడనీ, ఆ తప్పును గత సీఎం జగన్ పై మోపి ముందుకు సాగుతూ ఉండడం ఎంతవరకు సమంజసం అన్నారు. విద్యుత్ ఉద్యమం అప్పట్లో దేశంలోనే సంచలనాత్మకంగా చర్చనీయాంశంగా వుండేది. ఉద్యమం సమయంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాకుండా రాష్ట్ర సిఇఒగా ముద్ర వేసుకొని నియంతలా వ్యవహరించడంతోనే బాబు ఓటమికి గురైనా దని రాజారెడ్డి గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ఊపు దింపుడు ఉపన్యాసాలు ఇచ్చి ప్రజలకు విద్యుత్ చార్జీలు తగ్గించడంలో పాటు స్మార్ట్ మీటర్లు అడ్డుకుంటామని చెప్పి రాష్ట్ర ప్రజలను మరోసారి మోసానికి గురి చేయడంపై కమ్యూనిస్టు లుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు మల్లికార్జున రాజారెడ్డి నగర కార్యదర్శి శ్రీరాములు జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు టి. నారాయణస్వామి పద్మావతి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగేంద్ర కుమార్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య రమణ రాజేష్ కుళ్లాయిస్వామి రమేష్ సిపిఐ నాయకులు కృష్ణుడు రామకృష్ణ నరేష్ ఆనంద్ అల్లిపీరా జయలక్ష్మి ఎల్లుట్ల నారాయణస్వామి ధనుంజయ జానకి మున్నా సుందరరాజు మంజునాథ్ సమీర్ నాని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీ లోంచి పడి యువతికి తీవ్ర గాయాలు



**మదనపల్లె -సూర్య వాస్తవం, ఆగస్టు 28:** స్కూటీలోంచి పడి యువతి తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన గురువారం చౌడేపల్లి మండలంలో జరిగింది. బాధితురాలి కథనం మేరకు.. మండల ంలోని కొండామర్రికి చెందిన అనుప్రియ(20) స్కూటీలో సొంత పనిపై చౌడేపల్లికి బయలుదేరింది. మాం గ్రమధ్యంలోని చిన్నకుంట వద్ద కుక్క అడ్డు రావడంతో దాన్ని తప్పించే క్రమంలో అదుపుతప్పి కిందపడి తీవ్రంగా గాయపడింది. బాధితురాలని కుటుంబీకులు చికిత్స నిమిత్తం హుటా హుటిన మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు.

## బైకులో నుంచి పడి మహిళ పరిస్థితి విషమం



**మదనపల్లె -సూర్య వాస్తవం, ఆగస్టు 28:** బైకు లో నుంచి పడి మహిళ పరిస్థితి విషమించిన సంఘటన గురువారం గుర్రం కొండ మండలంలో చోటు చేసు కుంది. పోలీసుల కథనం మేరకు.. మర్రిపాడు గ్రామం, ఉసిరికాయల పల్లికి చెందిన పద్మావతమ్మ (55) సొంతపనిపై మర్రిపాడుకు బంధువు బైక్‌పై వెళుతుండగా, గ్రామ శివార్లలో ఆటో అడ్డు రావడంతో బైకు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో పద్మావతమ్మ తలకు బలమైన గాయాలు తగిలాయి. గమనించిన స్థానికులు బాధితురాలిని 108 లో మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె కోమాలోకి వెళ్లినట్లు తెలిపారు. పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. గుర్రంకొండ పోలీసులు విచారిస్తున్నారు.

## బాధిత మహిళల రక్షణ కోసం అద్దె వాహనం ఏర్పాటుకు ఆదేశం

**అనంతపురం - సూర్య వాస్తవం, ఆగస్టు 28:** ఐసీడీఎస్ అనుబంధం వన్ స్టాప్ సఖి సెంటర్ కు అద్దె వాహనం ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశించినట్లు ఐసీడీఎస్ పీడీ మల్లెపోగు నాగమణి గురువారం తెలిపారు. జిల్లా పరిధిలో వివిధ కేసుల్లో అత్యవసర పరిస్థితుల్లో బాధిత మహిళలను రక్షించేందుకు మారుతి ఎకో కానీ, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ తరహాలో ఉండే వాహనం ఏడాది పాటు కాల పరిమితితో సమకూర్చేందుకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ముందుగా రూ.3 వేలు డిపాజిట్ ను.. జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారత అధికారి, అనంతపురము పేరుతో డీడీ తీసి తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ నెల 31వ మధ్యాహ్నం 3.30లోపు అందజేయాలని పేర్కొన్నారు.

## వైద్యులపై దాడిని ఖండించిన హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్



**తనకల్లు - సూర్య వాస్తవం, ఆగస్టు 28** శ్రీ సత్య సాయి జిల్లా కదిరి టౌన్‌లో నిన్నటి రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి 12 గంటల సమయంలోకదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి డాక్టర్ల పైన నర్సులు పైన సిబ్బంది పైన దాడి చేసి గాయపరిచిన దుండగులను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపించాల్సిందిగా పోలీసు వారిని కోరుతున్నాం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవలు చేస్తున్నటువంటి డాక్టర్ల పైన దాడి చేయడం చాలా బాధాకరం మద్యం మత్తులో దుండగులు ఇలా దాడి చేసుకుంటూ పోతే డాక్టర్లకు సిబ్బందికి ప్రభుత్వ హాస్పిటల్ నందు రక్షణ లేకుండా పోతాఉంది వెంటనే సీసీ కెమెరాలు ద్వారా వాళ్లని గుర్తించి అరెస్టు చేయాల్సిందిగా కోరుతున్నానని హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం అన్నారు.

## మదనపల్లెలో ఘోర రోడ్డు ప్రమాదం - వ్యక్తి స్పాట్ డెడ్



**మదనపల్లె - సూర్య వాస్తవం, ఆగస్టు 28** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మండలం, కొత్తవారిపల్లి సమీపంలోని నాలుగు లైన్ల రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సుమారు 35 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి ప్రయాణిస్తున్న బైకును గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. చనిపోయిన వ్యక్తి ఎవరనేది ఇంకా తెలియ రాలేదు ఘటన సమాచారం అందుకున్న తాలూకా పోలీసులు కొత్తవారిపల్లి వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పెంచిన అనంతరం పోస్టుమార్టం కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## రామనపల్లెలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

- మహిళలకు ముగ్గుల పోటీలు- బహుమతుల ప్రధానం
- సీఐ తహాశీల్దార్‌ను సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు





**చెన్నూరు - సూర్య వాస్తవం, ఆగస్టు 28:** మండలంలోని రామనపల్లె గ్రామంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. గురువారం ఉదయం 6:30 గంటలకు గణపతి ప్రత్యేక పూజ, ప్రసాద వితరణ గావించారు. అలాగే ఉదయం ఏడున్నర గంటలకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతిగా రూ3016లు, రెండవ బహుమతిగా రూ 2016 లు మూడవ బహుమతిగా రూ1016లు ఇవ్వడం జరిగింది. మధ్యాహ్నం 11 గంటలకు అన్న ప్రసాద వితరణ సాయంత్రం ఐదు గంటలకు మ్యూజికల్ చైర్స్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ ఎం కృష్ణారెడ్డి. తాహాశిల్దార్ సరస్వతి పాల్గొని ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వినాయక చవితి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అతిథులు సీఐ కృష్ణారెడ్డికి,తహశీల్దార్ సరస్వతిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా వికలాంగ హక్కుల దినోత్సవం



**కుప్పం -సూర్య వాస్తవం, ఆగస్ట్ 28 :** కుప్పం మండలంలోని దళవాయికొత్తపల్లి పరిధిలోని ఎస్సీ కాలనీలో వికలాంగుల హక్కుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండల ఇన్చార్జి ఎం ఆర్ పి ఎస్ మండలం ఇన్చార్జ్ మురుగేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ రాజ్ కుమార్ మాదిగ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం ఆర్ పి ఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వికలాంగుల తరపున గొంతెత్తి ప్రశ్నించడం గర్వంగా భావిస్తున్నామన్నారు. అదేవిధంగా వికలాంగులకు పింఛన్ పెంపు వంటి అనేక విషయాల్లో మందకృష్ణ మాది పోరాటం వర్ణించలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళవాయి కొత్తపల్లి గ్రామ ప్రజలు వికలాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సంతోషంగా ఉండేలా కరుణించి కాపాడవయ్యా

- స్టేట్ బ్యాంక్ సమీపంలోని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, ఆగస్టు 28 :** ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, గణనాథుడు ఆశీస్సులు ప్రజలందరి పై ఎల్లవేళలా ఉండాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలో కొలువైన గణనాథుడుకి స్థానిక నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడి కమిటీ సభ్యులు ఎంపీపీ సుదర్శన్ రెడ్డికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమములో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి అర్చకులతో పూజాది కార్యక్రమాలు చేపట్టారూ. లక్కిరెడ్డిపల్లె పోలీసులు వినాయక మంటపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు,యువత పాల్గొన్నారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )